తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక మధు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- ఇబ్రహీంపట్నం రూరల్, జనవరి 1

బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఎలిమినేడులోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
– ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 1

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సోమవారం స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కాసోజు రాము మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- ఆమనగల్లు, జనవరి 1

వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 1 : మండలంలోని కవాడిపల్లి కోదండ రామచంద్రస్వామి సన్నిదిలో సర్పంచ్ సుజాతాయాదయ్యగౌడ్ కుమారులు ఉపేందర్‌గౌడ్, వరుణ్‌కుమార్‌గౌడ్ కన్నె స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ సోమవారం వైభవంగా జరిగింది. రామాలయం ప్రధాన అర్చకులు గురుస్వామి లక్ష్మణాచార్యులు, గురుస్వామి సుర్వి రాజూగౌడ్ మహాపడిపూజను జరిపించారు. అయ్యప్ప స్వాముల భజనలు, భక్తిగీతాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మల్లేశ్, జడ్పీటీసీ దాస్‌గౌడ్, వైస్ఎంపీపీ శ్రీధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కవాడిపల్లి అయ్యప్ప స్వాములు, పరిసర గ్రామాలు స్వాములు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న నాయకులు, స్వాములు

నూతన లక్ష్యాలను సాధించాలి

ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, జనవరి 1 : 2024 నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, అందుకు కృషి చేసి విజయం సాధించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023వ సంవత్సరంలో పోలీస్ అధికారులందరూ సమన్వయంతో పని చేసినందుకు అభినందించారు. ఈ ఏడాది కూడా నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని విజయం సాధించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యల తగ్గింపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు, గంజాయి రవాణా, మాదక ద్రవ్యాలపైన దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, డీఎస్పీలు నర్సింహులు, కరుణాసాగర్ రెడ్డి, శేఖర్ గౌడ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 47 మందిపై కేసులు

నూతన సంవత్సరం సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 47 మందిపైన కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ కోటి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలో పటిష్టమైన బందోబస్తుతో పాటు ప్రత్యేక బృందాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో ముగిసినట్లు ఆయన తెలిపారు.

బలిజగూడలో కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు

వీరభద్రస్వామి ఆలయంలో హోమం చేయిస్తున్న వేద పండితులు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 1 : మండలంలోని బలిజగూడలో వీరభద్రస్వామి ఆలయ రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక పూజలతో పాటు ప్రముఖుల ప్రవచనాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సురేశ్, వార్డు సభ్యులు భద్రి, నాయకులు ఐలయ్యగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, వెంకటేశ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

చేవెళ్లటౌన్, జనవరి 1: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ శైలజాఆగీరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సామిల్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: మాట్లాడుతున్న సర్పంచ్ శైలజాగిరెడ్డి

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

మాట్లాడుతున్న సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జంగయ్య తదితరులు

షాబాద్, జనవరి 1: గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు చందిప్ప జంగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ఈ నెల 31తో ముగుస్తున్నందున గతేడాది నుంచి పంచాయతీలకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విషయమై త్వరలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిని కలుస్తామని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, దర్శన్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, పాండు, పెంటయ్య, వెంకటేశ్, సత్యం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఆలయంలో పూజల్లో పాల్గొన్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

షాబాద్, జనవరి 1: ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తున్నదని చందనవెల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చందనవెల్లి హనుమాన్ ఆలయంలో అయోధ్య నుంచి తీసుకొచ్చిన శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన గ్రామస్తులకు అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో సతీశ్ ప్రతిభ

కడ్తాల్, జనవరి 1: అంతర్జాతీయ కరాటే పోటీల్లో మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన మాస్టర్ సతీశ్ రాణించాడు. ఢిల్లీల్లో రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో, మండలానికి చెందిన మాస్టర్ కేశవ కరాటే అకాడమీ శిక్షకుడు సతీశ్, సీనియర్ బ్లాక్ బెల్ట్ స్పిరింగ్ విభాగంలో వెండి పతకం సాధించాడు. అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తంగా రాణించి సతీశ్‌ని అకాడమీ ఫౌండర్ కేశవగౌడ్‌తోపాటు పలువురు మాస్టర్లు అభినందనలు తెలిపారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో వెండి పతకం సాధించిన సతీశ్

దామర్లపల్లిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న సర్పంచ్ లింగం

షాబాద్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని దామర్లపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ లింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేలు తన సొంతంగా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లుకుమార్, రమేశ్, మాధవచారి, మహేందర్, దయాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ ఇంటర్వ్యూలకు ఎంపికైన ఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

సిటీబ్యూరో, జనవరి 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలో విజయం సాధించడానికి కావాల్సిన ప్రిపరేషన్ కోసం ఉచిత వసతి, భోజనం సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు స్టడీ సర్కిల్ అధికారులు తెలిపారు. వార్షికాదాయం 3 లక్షల లోపు ఉన్న వారికి అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

టీ-సేవ కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ, జనవరి 1 : నిరుద్యోగులు ఉపాధి పొందడానికి టీ-సేవ బ్యాంకు మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నట్లు టీ సేవ సంస్థ డైరెక్టర్ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ టీ-సేవ బ్యాంకు మిత్ర ద్వారా డెబిట్‌కార్డ్సు, లైఫ్ టర్మ్ ఇన్సూరెన్స్ చెల్లింపులు, బస్సు, రైలు, విమానాల టికెట్స్ బుకింగ్, కొత్త పాన్‌కార్డులు, టెలికాం పోస్ట్‌పెయిడ్, ప్రీపెయిడ్, ఆల్ బ్యాంక్స్ మనీ ట్రన్స్‌ఫర్లు, ఆధార్ పేమెంట్ సిస్టం, మైక్రో ఏటీఎం సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లామా, ఇంజినీరింగ్ అర్హత గల యువకులు ఈ నెల 12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. వివరాలకు 8179955744, www.tsevacentre.com లో సంప్రదించవచ్చని కోరారు.